మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



జేఎస్‌డబ్ల్యూ నుంచి శ్రీ సిమెంట్ వరకు.. ఫైళ్లు తెరుద్దామా?

లోకేశ్ చూపిన మ్యాప్‌లోని జేఎస్‌డబ్ల్యూ, బ్రూక్‌ఫీల్డ్, ఏఎం గ్రీన్, రెన్యూ పవర్, శ్రీ సిమెంట్ వంటి సంస్థలు కూడా జగన్ హయాంలోనే రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్నాయని వైయస్సార్‌సీపీ పేర్కొంది. గుంటూరు జిల్లాలో రూ.1,500 కోట్లతో సిమెంట్ కర్మాగారం ఏర్పాటు చేయాలన్న శ్రీ సిమెంట్ ప్రతిపాదనను ఉదాహరణగా చూపింది. ఒక పరిశ్రమకు తొలి ఒప్పందం ఒక ప్రభుత్వ హయాంలో జరగవచ్చు. తర్వాతి ప్రభుత్వం పనులు వేగవంతం చేసి ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చేయవచ్చు. ఎవరి కృషి ఎంతో తేల్చడానికి తొలి ఒప్పందం, భూ కేటాయింపు, నిర్మాణం, ఉత్పత్తి ప్రారంభం జరిగిన తేదీలు చాలు. లోకేశ్ ఆ వివరాలను కంపెనీల వారీగా విడుదల చేస్తారా?